మరో ప్రపంచం

"కథల్లో చెప్పే రెక్కల జోడు దొరికితే బావుణ్ణు, నాలుగు దేశాలూ తిరిగి అన్నివింతలూ చూచి వద్దును కదా" అని అనుకొంటూ సిద్ధార్థుడు ఇంట్లోంచి బయటకు అడుగు పెట్టేసరికి, వాకిట్లో ఒక పాదరక్షల జత కంటబడ్డది. వాటికి రెక్కలు కూడా ఉన్నాయి. తనకోరిక విని దేవతలు ఆజోడు పంపించి ఉంటారని సిద్ధార్థుడు సంతోషించేడు. తొందరగా ఆజోళ్ల దగ్గరకు వెళ్లి, వాటిని తనకాళ్లకు తొడుక్కున్నాడు. ఆతరువాత 'జైపరమేశ్వరా' అనేసరికి, నేలమీదనుండి లేచి గాలిలో ఎగిరిపోతున్నాడు. వింత ఏమిటంటే సిద్ధార్థుడలా ఎగిరిపోవడం ఎవరూ చూడలేదు.

అతడలా ఎగిరిఎగిరి ఒక దట్టమైన అడవి మీదనుండి పోతున్నాడు. ఏపట్టణానికి వెళ్లడమో అతడింకా నిశ్చయించుకోలేదు. అకస్మాత్తుగా సిద్ధార్థుడి ఎడమ అరికాలిలో దురద పుట్టింది. గాలిలో ఎగురుతూనే సిద్ధార్థుడు వంగి, ఎడమకాలు జోడుతీసి, అరికాలు గోకుకొనే సమయంలో చెయిజారి ఆజోడు క్రింద పడి ముక్కలయింది! ఒక కాలిజోడుతో ఎంత ప్రయత్నించినా ఇకముందుకు సాగలేకపోయాడు సిద్ధార్థుడు!

మెల్లగా నేలమీద దిగేడు. ఒకజోడు నాశనమయింది. రెండవ జోడుతో ప్రయాణం సాగదు. "అద్దిరా! దైవమహిమ! ఎంత లోటే ఎంతకు వచ్చింది. ఇంటి దగ్గర హాయిగా కూర్చోలేక ఈమాయ జోడు తొడుగుకొని బయలుదేరాను. ఏదేశాలూ చూడకుండానే ఈ అడవిలో చిక్కుకొన్నాను. ఏమిటి దారి?" అని సిద్ధార్థుడు ఊరికే ఆలోచిస్తున్నాడు.

చీకటి పడుతోంది. సిద్ధార్థుడి చుట్టూ పొదలూ కీచురాళ్ల రొదలూ పుట్టలూ,—గులకరాళ్ల గుట్టలూ — ఎక్కడో పులుగుల అరుపులూ. సిద్ధార్థుడికి భయం వేసింది. ఎటుచూసినా దారీ తెన్నూ కనబడటంలేదు. ఏమిటి చెయ్యడమూ అని కొట్టుకొంటూన్న గుండెలతో, సిద్ధార్థుడు భగవంతుణ్ణి ప్రార్థించడం ప్రారంభించేడు.

కొడవంటి నరసింహం

ఉన్నట్టుండి, ఎండుటాకులమీద ఎవళ్లో నడుస్తూన్న శబ్దమైంది. సిద్ధార్థుడు తలఎత్తి చూసేడు. ఎదురుగా పొదలు కదులుతున్నాయి. ఎక్కడనుండో 'బ్యాటరీలైట్లు' వెలుగుతూన్నట్లు కాంతి కనిపిస్తోంది. సిద్ధార్థుడు ఆశ్చర్యంతో చూస్తున్నాడు. పొదలన్నీ చీల్చుకొని, నలుగురు విచిత్రవ్యక్తులు ముందుకు వచ్చేరు. వాళ్లు మానవులో, రాక్షసులో తెలియదు. ఒంటినిండా లోహకవచం ధరించిఉన్నారు. వాళ్ల నుదుటిమీద మూడవకన్నులా, ఒక 'బల్బు' వెలుగుతోంది. ఆ వెలుగే 'బ్యాటరీ' వెలుగులా, నేలమీద పడుతోంది. వాళ్ల లోహ కిరీటాల మీద నిటారుగా, సుమారు ఒకటిన్నర అడుగుల పొడవుగల ఇనప ఊచలున్నాయి. వాళ్లు మెల్లగా అడుగులు వేసుకొంటూ సిద్ధార్థుణ్ని సమీపించారు. అతడు భయంతో కెవ్వుమన్నాడు. స్పృహ తప్పిపోయింది...

మళ్ళీ, తెలివి వచ్చేసరికి, సిద్ధార్థుడొక పెద్ద యంత్రాగారంలో ఉన్నట్టు తెలుసుకొన్నాడు. ఆ నలుగురు లోహ మానవులూ, కనబడలేదు. చుట్టూ చూసేడు. అంతా విచిత్రంగా ఉంది. తను ఎప్పుడూ చూడని యంత్రాలు - లోహధేనువులూ, లోహాశ్వాలూ-అంతా అయోమయంగా ఉంది! సిద్ధార్థుడలా వెఱ్ఱివాడిలా ఏమీ తోచక నాల్గు దిక్కులూ చూస్తూఉంటే, ఒక ప్రక్కనుండి గంభీరమైన కంఠస్వరం ఒకటి అతడిని పలుకరించింది. సిద్ధార్థుడు ఆవంక తిరిగి చూచేడు. ఒక ఎత్తైనచోట, పట్టుపరుపులకుర్చీలో, మానవస్వరూపంతో ఒకవిచిత్రవ్యక్తి కూర్చొని ఉన్నాడు. మీసం, గడ్డం దట్టంగా బలిసి అతడి పెదవుల్ని పూర్తిగా కప్పివేసేయి అతడు నిశ్చలంగా కూర్చొని ఉన్నాడు. ఏమీ చైతన్యంలేదు. అతడి ముందు కొన్ని 'డజన్ల' మీటలు చేతికందుబాటులో ఉన్నాయి.

సిద్ధార్థుడు నోటమాటలేకుండా ఆ వ్యక్తిని చూస్తూఉన్నాడు. ఆ వ్యక్తిలోనుండి శబ్దాలు బైటకురావడం మొదలుపెట్టేయి. ఆ శబ్దాలు సిద్ధార్థుడి చెవుల కీవిధంగా వినిపించేయి—

శబ్దం : నేనెవరో నీకు తెలుసా ?

సిద్ధార్థుడు : నాకు తెయదు.

శబ్దం : నేను ఈ నవీన ప్రపంచానికి సృష్టికర్తనీ, పాలకుణ్ణీ. నాచేతిదగ్గరఉన్న మీటలు-కావలసినవి నొక్కుతూ, కదలకుండానే, ఈ యంత్రాగారంఅంతా, చిత్తం వచ్చినట్లు నడపగలను. ఇక్కడ ఎన్నో విచిత్రాలున్నాయి. చూడాలనిఉందా?

సిద్ధార్థుడు: విచిత్రాలుచూడాలనే ఇంటినుండి బయలుదేరేను. దారిలో, అడవిలో పడి దిక్కులేకఉంటే ఎవరో లోహమానవులు నామీదకు వచ్చేరు

శబ్దం : వాళ్లు నా సేవకులు. వాళ్లు

ఒకచోట ఉక్కుకోడి గుడ్లు పెడుతోంది. మరొకచోట మరల సాలీడు పట్టుదారాలతో బట్టలు నేస్తోంది. ఇంకోచోట మీట నొక్కగానే రంగురంగుల బట్టలు కట్టుకొని కొందరు ఆడపిల్లలు గాలిలోనే నాట్యంచేసి మాయమయ్యారు. ఇంతా ఎన్నో వింతలు, విచిత్రాలు.....

మరో ప్రపంచం

చీకట్లో కూడా చూడడానికి, వాళ్ళనుదుట్లో 'బల్బు' పెట్టి, వాళ్ళబుర్రలో పెట్టిన 'బ్యాటరీ'వల్ల వెలిగేలా చేసేను. అంతే కాదు. వాళ్ళెంత దూరంలో ఉన్నా నా ఆజ్ఞలు వాళ్ళకు వినిపించడానికి వాళ్ళ తలలమీద ఇనప ఊచలు తగిలించేను. ఇక్కడ నేను శబ్దగ్రాహక యంత్రంలో మాట్లాడితే చాలు, నా మాటలు గాలిలో తేలుతూపోయి, వాళ్ళతలలమీది ఇనపఊచల గుండా వాళ్ళ మెదడులలోకి ప్రవేశిస్తాయి. వాళ్ళే నిన్నిక్కడికి తీసుకొనివచ్చేరు. ఇక్కడి వింతలన్నీ చూడాలనిఉంటే చెప్పు. ఒక మనిషిని తోడిచ్చిపంపుతాను.

సిద్ధార్థుడు : మీరెవరో చాలా గొప్ప వారు! ఇక్కడి వింతలన్నీ చూడాలనే ఉందికాని పొద్దుటినుండీ ఏమీ తినలేదు. ఆకలివేస్తోంది.

శబ్దం:- ఫరవాలేదు. నేను పంపే మనిషే నీకు ఆహారంకూడా ఇస్తాడు.

అలా అని విచిత్రవ్యక్తి ఒక మీట నొక్కేడు. ఎక్కడనుంచో ఒక లోహమానవుడు వచ్చేడు. అతడికి ఏవేవో మాటలు చెప్పేడు. అప్పుడా లోహమానవుడు సిద్ధార్థుని దగ్గరకు వచ్చి తనతో రమ్మని సంజ్ఞ చేసేడు. 'వెళ్ళు' అని పైనుండి శబ్దం వినిపించింది. మారుమాటాడకుండా సిద్ధార్థుడు లోహమానవుణ్ణి వెంబడించేడు.

ఇద్దరూ ముందు ఒక ఖాళీ గదిలోకి వెళ్ళేరు. అక్కడ గోడమీద కొన్ని మీటలున్నాయి. లోహమానవుడు వాట్లో ఒక మీటని నొక్కేడు. పైనుండి ఒక బల్ల దిగి నేలమీదికి వాలింది. అలాగే ఒక కుర్చీకూడా పైనుండి దిగి బల్లప్రక్క చేరింది. ఆ కుర్చీ మీద కూర్చోమని లోహమానవుడు సిద్ధార్థుడికి సంజ్ఞ చేసేడు. సిద్ధార్థుడు కూర్చున్నాడు. లోహమానవుడు ఇంకో మీట నొక్కేడు. బల్ల మీదికి ప్లేట్లతో తినుబండారాలు ప్రత్యక్షమయ్యేయి. వాటిని తినడానికి చెయ్యి ఎత్తబోతే సిద్ధార్థుణ్ణి వారించి, లోహమానవుడు ఇంకో మీట నొక్కేడు. ఒక్కొక్క తినుబండారమే ఎగిరి సిద్ధార్థుడి నోటిలో పడడం మొదలుపెట్టింది. దాహం వేసినప్పుడు, అడగకుండానే నీటిగ్లాసు నోటిదగ్గరకు వచ్చి వాలి నోట్లో నీరుపోసింది. సిద్ధార్థుడి ఆకలితీరింది! లోహమానవుడొక మీటనొక్కగానే అన్ని వస్తువులూ మాయమయ్యేయి. అప్పుడు వాళ్ళిద్దరూ తిరిగి యంత్రాగారంలోకి ప్రవేశించారు.

అక్కడ ఒక లోహధేనువువద్ద సిద్ధార్థుణ్ణి ఆపేడు లోహమానవుడు. అక్కడ ఒక మీట నొక్కగానే ఆ ఉక్కు ఆవు మూతి దగ్గరకు నాలుగు బాల్చీలు నడుచుకొంటు వచ్చేయి. వాట్లోకి తొంగిచూసేడు సిద్ధార్థుడు. ఒక దాంట్లో సున్నంనీళ్ళూ-ఒకదాంట్లో మైదాపిండీ-మరొక దాంట్లో పంచదారా-నాలుగో దాంట్లో మంచినీళ్ళూ కనిపించేయి. అంతలో, లోహమానవుడు, ఆవుకడుపు వద్ద ఒక చిన్న మరతిప్పగానే, కడుపులోనే ఒక తలుపు తెరుచుకొంది. సిద్ధార్థుణ్ణి లోపలికి చూడమని సంజ్ఞ చేసేడు. లోపల ఒక పెద్ద గంగాళం ఉంది. అందులోకి, ఆవు మూతి వద్దనుండి నాలుగుగొట్టాలు వచ్చి వంగి ఉన్నాయి. గంగాళంమధ్య ఒక ఇనుప కవ్వం తిరుగుతోంది. లోహమానవుడు ఆవు ఎడమచెవి నులిపేడు. బాల్టీలలోని పదార్థాలు ఆవు తాగడం మొదలుపెట్టింది. ఒక్కటొక్కటిగా, సున్నం నీళ్ళూ, పంచదార, మైదాపిండీ, మంచినీళ్ళూ అన్నీ ఆవుకడుపులో గంగాళంలో పడుతున్నాయి కవ్వం గిర్రున తిరుగుతోంది. అలా కొంతసేపయాక ఆవుపొదుగులు నాలుగింటినుండీ ఒక్కసారిగా క్రింద కళాయిలోకి పాలుపడడం ఆరంభించింది! సిద్ధార్థుడు విస్తుపోయి చూస్తున్నాడు. ఆ పాలని రుచిచూడమని లోహమానవుడు సంజ్ఞ చేసేడు. సిద్ధార్థుడు రుచిచూసేడు. అచ్చంగా ఆవుపాలు!

అక్కడనుంచి ఇద్దరూ కలిసివెళ్ళేరు. ఒక చోట నాలుగైదు నాగుపాములు బుస్సలు కొడ్తూ, గాజు పాత్రలలోకి విషం కక్కుతున్నాయి. ఒక గ్లాసుతీసి తాగమని లోహమానవుడు సంజ్ఞ చేసేడు. భయంతో సిద్ధార్థుడు అక్కడనుండి ముందుకు పారిపోబోయాడు కాని లోహమానవుడు పట్టుకొని ఆపేడు. తరువాత అతడొక మీట నొక్కగానే పాములు విషం కక్కడంమాని పడుకొన్నాయి. ఒకవిషం గ్లాసు ఎగిరి సిద్ధార్థుడి నోటిలో ఒలికింది. అది విషంకాదు అమృతం! తియ్యగా ఉంది. అదేదో మర్చత్తుకొన్నాడు సిద్ధార్థుడు.

అక్కడనుండి మళ్ళీ కదిలేరు. ఒకచోట ఉక్కు కోడిగుడ్లు పెడుతోంది! మరొక చోట మరల సాలీడు పట్టుదారాలతో బట్టలు నేస్తోంది! ఇంకోచోట లోహమానవుడు మీట నొక్కగానే రంగురంగుల బట్టలు కట్టుకొని కొందరు ఆడపిల్లలు గాలిలోనే నాట్యంచేసి మాయమయ్యేరు! ఇంకా, ఇంకా ఎన్నోవింతలు- విచిత్రాలు- వివిధ యంత్రాలు- బర్రున శబ్దంచేస్తూ గిర్రున తిరిగే లోహ చక్రాలు- అన్నీ చూచి సిద్ధార్థుడి ఒళ్ళు తిరిగింది. కళ్ళు మూతలు పడ్డాయి.

మళ్ళీ కళ్ళు తెరిచేసరికి, లోహమానవుడు లేడు. ఎదురుగా ఎత్తైన స్థలంలో ఆమాయ ప్రపంచపు సృష్టికర్త ఉన్నాడు. సిద్ధార్థుడి చెవిలో మళ్ళీ శబ్దం మ్రోగింది.

శబ్దం: అన్ని వింతలూ చూచేవా! చూ సె నేనెంత గొప్పవాణ్ణో! ఏ పని అయినా ఇక్కడనుంచే కదలకుండా చేయించుకోగలను. నేనే దేవుణ్ణి.

సిద్ధార్థుడికి ఈ "అయోమయ" ప్రపంచం రుచించలేదు. మామూలు మనుష్యులు కనిపించడంలేదు. ప్రకృతి అందంలేదు. అన్నీ మీటలు- యంత్రాలు ఒక సందేహం అతడి మనస్సులో మెరసింది. అతడిలా అడిగేడు. "ఓ మహాశక్తి! ఇవన్నీ నీవొక్కడవే సృష్టించేవా?"

శబ్దం : నీకు తెలుసుకోవాలని ఉంటే చెబుతాను. విను. ఈ యంత్రాలు నిర్మించడానికి ఎందరో మానవులు పనిచేసేరు. పని పూర్తికాగానే అందర్నీ పాతాళగృహంలోకి తోసివేసేను.

సిద్ధార్థుడు : అందర్నీ ఒక్కడవే!

శబ్దం : అవును. నా దగ్గర ఒక యంత్రం ఉంది. మీట నొక్కగానే అందులోనుండి కనబడని కాంతి కిరణాలు బయటకు వచ్చి మనుష్యులశక్తి పీల్చి వశింపచేస్తాయి ఆ విధంగానే నాకోసం పనిచేసినవాళ్ళందర్నీ శక్తిహీనుల్ని చేసి పాతాళానికి కూలదోసేను.

సిద్ధార్థుడికి ఆవిచిత్రవ్యక్తి అంటే ఒక్కసారిగా అసహ్యం పుట్టుకొచ్చింది. మనుష్యులచేత అవసరం అయినంతవరకు పని చేయించుకొని తరువాత అగాధాలలో కూలదోసిన అతడి క్రూరత్వానికి సిద్ధార్థుడి ఒడలు మండిపోయినవి. కోపంతో "తోడి మానవులని పీల్చి పిప్పిచేసి, యంత్రాలతో కులుకుతున్నావు! సృష్టికర్తననీ, దేవుణ్ణనీ విర్రవీగుతున్నావు! నీ దుర్మార్గానికి ప్రతీకారం జరక్కపోదులే"అని సిద్ధార్థుడు గట్టిగా అరిచేడు.

శబ్దం : నన్నే దూషిస్తావుగా! చూద్దు, నిన్నేం చేస్తానో. ఈ మీట నొక్కితే చాలు నువ్వు మాడి భస్మం అయిపోతావు.'

సిద్ధార్థుడు: 'భగవంతుడు నన్ను రక్షిస్తాడు. నీఇష్టం వచ్చినట్లు చేసుకో.'

విచిత్రవ్యక్తి మీట నొక్కేడు--కాని-- ఏమీ కాలేదు. దైవికంగా ఎక్కడో ఒక విద్యుత్తంతువు తెగింది. దాంతో అన్ని యంత్రాలు ఆగిపోయేయి ఆవ్యక్తిశక్తి సన్నగిల్లింది. యంత్రాలను శాసించే ఆ వ్యక్తి విద్యచ్ఛక్తి సమ్మెకట్టగానే, నిస్సహాయుడైనాడు.

"జై పరమేశ్వరా" అంటూ సిద్ధార్థుడు బయటకు వచ్చేశాడు. ఆకాశంలో నల్లమేఘాలు కూడి, ఢీకొని పిడుగుల వర్షం కురిపించేయి.

మరో ప్రపంచం మాడి భస్మం అయింది.

ఆ చప్పుడుకు, సిద్ధార్థుడికి మెలకువ వచ్చి, కళ్ళు నులుముకొంటూ పక్కమీద నుండి లేచేడు.